31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 02 జూన్ 2026 | పేజీలు : 8

## నిర్లక్ష్యం ప్రాణాలను తీసింది





- ఫోన్‌లో ఐపీఎల్ మ్యాచ్ చూస్తూ డ్రైవింగ్
- బావిలోకి దూసుకు వెళ్లిన కారు
- ఒకరి మృతి ఇద్దరికి గాయాలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 1:** నిర్లక్ష్యం ప్రాణాలు తీసింది. సెల్ ఫోన్ డ్రై వింగ్ అనంత లోకాలకు తీసుకువెళ్లింది. సెల్ ఫోన్లో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ చూస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల కారు బావిలోకి తీసుకువెళ్లింది. ఈ ప్రమా దంలో ఒకరు మృతి చెందగా -2లో

### ఇసుక దందాలో
## డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా





- అకాల వర్షానికి నష్టపోయిన వారికి నష్ట పరిహారం,తడిసిన ధాన్యం, కొనుగోలు చేస్తాం
- రాష్ట్ర సాంఘీక శాఖ మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 01 :** ఇసుక దందాలో తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.ఆదివారం రాత్రి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో కురిసిన ఆకాల వర్షాలకు జరిగిన నష్టాన్ని మంత్రి అడ్లూరి పరిశీలించిన సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై నిరాదా రమైన ఆరోపణలుచేస్తున్నారని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇసుకదందా జోరుగాసాగిందని ఆసమయం లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరేళ్ల గ్రామం నుంచి మానేరు ఇసుకను రోజువందల లారీల్లో రవాణ చేసే వారని, అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్నక్రమంలో పలువురు లారీల కింద పడి మరణించారని మంత్రి అడ్లూరి గుర్తుచేశారు. నేరేళ్ల దళితులు అక్రమ ఇసుక రవాణపై అందోళన చేస్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల పై పోలీసు లతో థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బందిపెట్టారని మంత్రి అడ్లూరి అన్నారు.వారిహయాం లో దళితులపై జరిగిన దాడుల పై మాట్లాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంలో ఇసుక దందా లో తనకు వాటాఉం దనిమాట్లా డుతున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. ఇసుక దందాలో తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేయడా నికి సిద్దమని మంత్రి అడ్లూరి అన్నారు. మాజీ మంత్రి కొప్పుల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మంత్రి అడ్లూరి హితవు పిలికారు.తడిసినవడ్లు మొక్కజోన్నలు కొనుగోలు చేస్తా మని, రైతులు ఎవ్వరు అందోళ న చెందవద్దని మంత్రి తెలి పారు ఆకాల వర్షానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరంగా అదుకుంటా మని అడ్లూరి లక్ష్మన్ కుమార్ తెలిపారు.ధర్మారం మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### "ఈటల" కోటలో
## ఏం జరుగుతోంది?



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**
మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు వ్యతిరేకంగా కొందరు హైదరాబాదులో ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. గులాబీ పార్టీ నుండి 2021లో బయటకు వచ్చి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన ఈటెల తదనంతరం సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెంది తర్వాత మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందారు. ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించారు. కానీ అది ఆయనకు దక్కలేదు. ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, ఈటెల రాజేందర్ కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉన్నట్టు కార్యకర్తలే చెబుతున్నారు. కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉందనుకుంటున్న తరుణంలో కేంద్ర పదవి ఆశిస్తున్న ఈటలకు వ్యతిరేకంగా హైదరాబాదులో పోస్టర్లు వెలవడం సంచలనం రేపింది. ఈ విషయంలో సమగ్ర విచారణ చేయాలని ఈటెల ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు రామచందర్ రావుకు ఫిర్యాదు చేశారు. అయితే హైదరాబాదులో వెలసిన పోస్టర్లలో ఈటెల ను పార్టీ ఆదుకుందని, ఉప ఎన్నికల్లో గెలిపించిందని, అయినప్పటికీ ఆయన తన సొంత బలంతోనే గెలిచినట్టుగా చెబుతున్నారని, ఆయన పార్టీకి చేసిందేమీ లేదని పేర్కొనడం గమనార్హం. ఇటీవల నమోదైన ఓ పోలీసు కేసు విషయంగా బండి సంజయ్ వర్గం ఆగ్రహంతో ఉంది. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా బండి సంజయ్ స్థానంలో ఈటలకు అవకాశం కల్పిస్తారని -2లో

### ఐఐటి అడ్వాన్స్ డ్-2026 ఫలితాల్లో
## 'అల్ఫోర్స్' అఖండ విజయం








**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 1 :** నిన్న ప్రకటించబడిన ఐ.ఐ.టి అడ్వాన్స్- 2026 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారు. కె. ప్రజ్ఞాన్ దీపక్ 75 వ ర్యాంకు సాధించగా, సి. హెచ్. లక్ష్మీహాసిని 400, ఎన్. రత్నప్రకాశ్ 497, బి. లిఖిత్ సాయి 785, ఎమ్. వశిష్ఠ 800, బి. స్పందన 954, కె. ధనుష్ 1294, ఎమ్. జోహన్ 1400, పటేల్ అక్షయ 1488, సి.హెచ్. అభిరామ్ రావు 1618, ఎ. సత్యవర్ధన్ 1678 ర్యాంకులు సాధించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. 1,000 లోపు 6 మంది విద్యార్థులు,2,000 లోపు 11 మంది విద్యార్థులు,3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల అహర్నిషలు -2లో

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

**- రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, జూన్ 01 : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో కాటారం మం డల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం ప్రజలు ఇండ్లలో పండ్ల మొక్కలు నాటేందుకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. చెట్లు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో పెను మార్పులు వస్తున్నాయని, ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణంలో వేడి పెరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలు మరియు పట్టణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆ యన తెలిపారు.గ్రం ధాలయ చైర్మన్ రాజాబాబు, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూసర్వేలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు

**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 2 :** బీర్పూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామానికి చెందిన ఆబాది భూమిని కొందరు వ్యవసాయ భూమిగా చూపించి పట్టాలు పొందడానికి కొందరు కుట్రలు చేశారు. భూసర్వేలో జరిగిన అవకతవకలపై మాజీ గ్రామ సర్పంచ్ సీపతి రమేష్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాజాగౌడ్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపతి రమేష్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన అబాది భూమిని కొందరు రైతులు అక్రమంగా కబ్జా చేసి సాగు చేసుకుంటూ, ఇటీవల జరిగిన పైలెట్ భూసర్వేలో పట్టాభూమిగా నమోదు చేసుకున్నారు. దీనికి అప్పటి అధికారులు చేశారు. మళ్ళీ రీసర్వే చేసి అబాది భూమిని కబ్జాదారుల నుండి విడిపించి, కబ్జా చేసినవారిపై, వారికి సహకరించిన అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ను కోరారు.

## ముజాహిద్ హుస్సేన్‌కు సన్మానం



**చురకలు విలేఖరి కరీంనగర్, జూన్ 01:** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో అన్ని హోదాలకు సంబంధించిన ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తూ ఆ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తున్న తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ పన్నుల శాఖకు చెందిన ఉద్యోగ సంఘం నాయకులు భారీ ఎత్తున మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు సన్మానం చేసినారు ఈ సందర్భంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు నా దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు ఆ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రస్థాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆర్థిక శాఖ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వాణిజ్య పన్నుల శాఖ ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు దృష్టికి కూడా తీసుకొని వెళ్లి ఆ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తున్న మా సంఘం సభ్యులు ఉద్యోగులు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు. ప్రమోషన్లకు మరియు సీనియార్టీలో ఏదైనా జరిగిన కూడా రోస్టర్ పాయింట్స్ లో ఎవరికైనా అన్యాయం జరిగినా మరియు వికలాంగుల ఉద్యోగులకు కూడా రోస్టర్ పాయింట్ వస్తుందా లేదా అని అన్ని రకాల సమస్యలను తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు అతను కూడా రాష్ట్ర సంఘం లెటర్ ప్యాడ్ మీద రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి ఉద్యోగులు తీసుకొని వచ్చిన సమస్యలు రాష్ట్రస్థాయి డివిజన్లో స్థాయిలో జాయింట్ కమిషనర్ల దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తున్న మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు మా వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు ఎవరు చేయనటువంటి వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న గత ఏ సి టి ఓ జీఎస్టీ వచ్చిన తర్వాత డిప్యూటీ స్టేట్ టాక్స్ అధికారి హోదా మారిన తర్వాత దాదాపు 600 మంది ఏ సి టి ఓ లకు అందరికీ గజిటెడ్ హోదా వచ్చినట్లు పది సంవత్సరాలు సుదీర్ఘముగా పోరాటం చేసి ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా దక్కినట్లు కృషిచేసిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు తెలంగాణ స్టేట్ టీఎన్జీవోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి ప్రత్యేకముగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ గతంలో 2001 సంవత్సరంలో తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం స్థాపించి తెలంగాణ రాష్ట్రం అంతట వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు దాదాపు 30 సంవత్సరాలు సుదీర్ఘముగా పోరాటాలు చేస్తూ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తున్నారు ఈ నాయకుడు ఇప్పుడు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పేరును ఇప్పుడు ది తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ అని పేరును మార్చడం వలన ఇప్పుడు రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగిస్థాయి నుండి సిటిఓ స్థాయి వరకు ఈ సంఘం ద్వారా ఉద్యోగుల సమస్యలను రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేసే అవకాశం ఇప్పుడు వచ్చిందని అందుకే వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి ఒక్కరు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు అభివందనాలు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు జి గోపి కిషోర్ జి ప్రభాకర్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ అమృత రావు జగదీష్ రమేష్ అజయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రీన్ బడ్జెట్‌తో పచ్చదనానికి ప్రాధాన్యం

### -మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 01 :** నిర్మల్ పట్టణ మున్సిపల్ బడ్జెట్‌లో ప్రత్యేకంగా గ్రీన్ బడ్జెట్ ప్రవేశపెట్టామని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారు తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు మున్సిపల్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.సారంగాపూర్ మండలం చించొలి (బి) గ్రామ సమీపంలోని గండిరామన్న పట్టణ పార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ సిబ్బందితో కలిసి పార్కును సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, చెట్ల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో ఇప్పటికే విస్తృత అవగాహన ఏర్పడిందన్నారు. నిర్మల్ పట్టణం మరియు శివారు ప్రాంతాల్లో పండ్ల, పూల మొక్కలను పెద్ద ఎత్తున నాటేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. పట్టణానికి ఆనుకుని అటవీ ప్రాంతం ఉండటం స్థానికుల అదృష్టమని అభిప్రాయపడ్డారు.అయితే కోతుల సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక కుటుంబాల్లో ఇంజెక్షన్లు తీసుకున్న వారు ఉన్నారని పేర్కొన్నారు. కోతులను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టుకుని దూర ప్రాంత అటవీ ప్రాంతాల్లో వదిలివేయడంతో పాటు, కుటుంబ నియంత్రణ చర్యల కోసం కొన్ని కోతులను అటవీ శాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. చికిత్స అనంతరం వాటిని సమీప ప్రాంతాల్లో కాకుండా దూర అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టాలని అటవీ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ సోమ భీంరెడ్డి, నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, భైంసా ఏ.ఎం. సి.చైర్మన్ సిందే ఆనంద్ రావు పాటేల్, సారంగాపూర్ ‌వైస్ చైర్మన్ అబ్దుల్ హాది కౌన్సిలర్లు, ఫారెస్ట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### "ఈటల" కోటలో

# ఏం జరుగుతోంది?

**మొదటి పేజీ తరువాయి...** ఒక వర్గం ప్రచారం చేస్తుండగా.. బండి సంజయ్ వర్గం మాత్రం ఖండిస్తోంది. బండి సంజయ్ గతంలో గ్రేటర్ హైదరాబాదులో మెజార్టీ స్థానాలు గెలిపించారని అలాగే రాష్ట్ర అధ్యక్షునిగా పార్టీని తన పాదయాత్రలతో బలోపేతం చేశారని మంత్రి పదవికి ఎలాంటి డోకా లేదని చెబుతున్నారు. అయితే రాష్ట్ర బిజెపిలో నేతల మధ్య దూరం పెరుగుతోంది. ఒకరికి మరొకరు అంటే పొసగడం లేదు. ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై ఢిల్లీతో పాటు రాష్ట్రంలోని అధిష్టానం ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది. గ్రామపంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అనుకున్న మీద సీట్లను సాధించలేక పోయింది. నాయకుల మధ్య ఐక్యత కొరవడమే పార్టీ అనుకున్న స్థాయిలో ఎదగక పోవడానికి కారణమని అభిప్రాయం క్షేత్రస్థాయిలో వ్యక్తం కావడంతో పాటు.. కార్యకర్తలు కూడా ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి నేరుగా తీసుకువెళు_న్నారు. ఇక ఈటల రాజేందర్ గులాబీ పార్టీలో ఉన్నప్పుడు కూడా అలజడి చెలరేగగా బిజెపిలోనూ ఆయన అంటే సీనియర్ నేతలకు మింగుడు పడడం లేదు. మొదటినుండి పార్టీలో ఉండి కాషాయ డిఎన్ఎ ఉన్న నేతలకు మాత్రమే ఉన్నత స్థాయి పదవులు ఇవ్వాలని సీనియర్లు కోరుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇకపోతే స్థానిక హుజురాబాద్ నియోజకవర్గంలోనూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈటెల రాజేందర్ వర్గాల మధ్య ఆదిపత్య పోరు నడుస్తూనే ఉంది. ఈటెలకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాకపోవడానికి బండి సంజయ్ కారణమని ఈటెల వర్గం చెబుతుండగా.. బండి రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి దిగిపోవడానికి ఈటల కారణమని బండి వర్గం చెప్తోంది. ఈటెలకు ఎప్పుడూ రాజకీయంగా ఏదో ఒక సమస్య ఎదురు కావడం, ఎప్పుడు వార్తల్లో ఉండడం స్థానిక రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా ఉంది. తాజాగా ఆయనకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం రాజకీయ వర్గాల్లో సరికొత్త చర్చకు దారితీస్తోంది.

## ఐఐటి అడ్వాన్స్ డ్-2026 ఫలితాల్లో...

**మొదటి పేజీ తరువాయి....** కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ఎప్సెట్-2026లో మా అల్ఫోర్స్ విధ్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు.కరీంనగర్ జిల్లాలో ప్రప్రథమంగా ఐ.ఐ.టి. కోచింగ్ అంధించి అనేక మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి.లలో సీట్లు సాధించే విధంగా తీర్చిదిద్దిన మొదటి మరియు ఏకైక విద్యాసంస్థ అల్ఫోర్స్ అని ఈ సంధర్భంగా తెలియజేయుచున్నాను. ప్రతీ సంవత్సరం అల్ఫోర్స్ అందించిన అద్భుతమైన ఐ.ఐ.టి కోచింగ్ ద్వారా ఐ.ఐ.టిలలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరగడం విశేషం.రాబోయే నీట్-2026 ఫలితాలలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.ఐఐటి-2026 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను మన: స్ఫూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్నాను.

## నిర్లక్ష్యం ప్రాణాలను తీసింది

**మొదటి పేజీ తరువాయి....** ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి వద్ద జరిగింది. జగిత్యాలకు చెందిన నివేష్, అశ్విన్, అరుణ్ అనే ముగ్గురు యువకులు థార్ వాహనంలో మొబైల్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూస్తూ ప్రయాణించారు. ఈ క్రమంలో వాహనం నడుపుతున్న యువకుడు రోడ్డు చూడటం మరిచిపోయాడు. దీంతో దారితప్పిన కారు పక్కనే ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. డ్రైవింగ్ చేస్తున్న జగిత్యాలకు చెందిన అరుణ్ బావిలో మునిగి మృతి చెందగా, మరో ఇద్దరు నివేష్, అశ్విన్ గాయాలతో బయటపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది రెండు గంటలు శ్రమించి అరుణ్ మృతదేహాన్ని, కారును బయటకు తీశారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి జూన్ 1:** వరి ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ధర్మపురి మండలం జైన, దొంతపూర్ గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిశీలనలో డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి,సంబంధిత మండలాల తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# 16 నెలలుగా నివేదిక ఇవ్వని డిపివో

**-రాష్ట్ర కమీషనర్ ఆదేశాలు కూడా భేఖతర్**
**-చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు**



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 1 :** జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ గత 16 నెలలుగా నివేదిక సమర్పించకుండా జాప్యం చేస్తున్నారని పలు అనుమానాల తో ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజా వాణిలో కోరుట్లకు చెందిన చుక్క గంగారాజం పిర్యాదు చేశారు. 2025 సెప్టబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ జారీ చేసిన ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారి భే ఖాతర్ చేశారని పిర్యాదు దారుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు . కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై 2025 మార్చ్ 3న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కోరుట్ల ఎంపివో విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. సంజాయిషీ స్వీకరించిన డిపివో చట్టపరమైన చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ నేటి వరకూ జిల్లా కలెక్టర్‌కు ఎలాంటి నివేదిక సమర్పించకుండా కాల యాపన చేస్తున్నారని పిర్యాదు దారుడు చుక్క గంగారాజం ఆరోపించారు. అనేక మార్లు పిర్యాదులు చేస్తూ ప్రత్యక్షంగా డిపోవో ను కలిసినా ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిపివో చేస్తున్న కాలయాపన పై తనకు పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారాజం పేర్కొన్నారు.


# ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్, కొజన్‌కొత్తూర్ గ్రామాలలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం సోమవారం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ నిర్వహించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం మరియు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం , రైతులకు సమీకృత పోషక యాజ మాన్యం, నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, యూరియా బుకింగ్ యాప్, రైతు రిజిస్ట్రీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించాలని,పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల నేల సారం తగ్గడంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని, అటువంటి చర్యలకు రూ.5 వేల నుండి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ఎఓ రాజ్ కుమార్ తెలిపారు. వరి సాగులో వినియోగదారుల ఆదరణ పొందిన సన్న రకాలైన బిపిటి-5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, జై శ్రీరామ్, కె ఎన్ ఎం-1638, జె యల్ -1798 రకాలను సాగు చేసి మెరుగైన ధరతో పాటు ప్రభుత్వం అందించే బోనస్ ను పొందవచ్చునని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చల్లా రక్షిత,బోనగిరి స్వాతి వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఆర్డీఓకు వినతి

**-ప్రజావాణిలో మెట్టుపల్లి ముస్లిం సోదరుల వినతిపత్రం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 01 :** కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణం లో హిందూ,ముస్లిం ప్రజలు సోదర భావంతో కలిసి జీవిస్తున్నారని తెలిపారు .గోవధ కారణంగా హిందూ సమాజాని కి చెందిన పలువురి మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. అందువల్ల గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే అంశానికి ముస్లిం సోదరులుగా తాము మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దేశంలో సామరస్య వాతావరణం మరింత బలోపేతం కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని వారు తమ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కన్నతల్లిని ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకు

**-సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సాయంతో ఆర్డీవోకు ఫిర్యాదు....కేసు నమోదు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 1 :** జగిత్యాల పట్టణము తులసి నగర్ కు చెందిన ఎడ్ల నర్సమ్మ (80)అనే వృద్ధ తల్లిని కొడుకు హను మాన్లు చిత్ర హింస లకు గురి చేసి ఇంట్లోంచి వెళ్ళ గొట్టాడని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ను ఆశ్రయించింది. హరి అశోక్ కుమార్ సాయంతో ఈ మేరకు జగిత్యాల ఆర్డీ ఓకు ఫిర్యాదు చేయగా వృద్ధుల సంరక్షణ కింద కేసు నమోదు చేశారు. అనంతరం అ వృద్ధతల్లి విలేక రులకు రోదిస్తూ గోడు వినిపించింది. నా కొడుకు హనుమండ్లు,కోడలు మంజుల, మనుమడు సంజీవ్ గత 4 ఏళ్ల నుండి నన్ను కొడుతూ ఇంటి లోనుంచి వెళ్లి పోవాలని,నాకు తినడానికి తిండి పెట్టక హింసలకు గురి చేస్తూ సోమవారం ఇంటిలో నుంచి గెంటి వేషాడని,నన్ను నా ఇంటిలో ఉండేటట్లు,నా కొడుకు నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని ఏడుస్తు తెలిపింది. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారి పి. హన్మంత్ రెడ్డి,ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వనాతం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో బదిలీలు తప్పనిసరి

**-బదిలీ పంచాయతీ కార్యదర్శులకు సన్మాణం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (01) :** విధినిర్వహణలో బదిలీలు తప్పనిసరని ఇబ్రహింపట్నం ఎంపిడివో సిహెచ్ గణేష్ అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని మండపరిషత్ కార్యలయం లోఇటివల సాదరణ బదిలలో బదిలీ అయిన నిరోషా,సరిత,గుడురు శ్రీకాంత్,మనోజ్ ,రమేష్ లను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండలం వారు అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ రామకృష్ణ రాజు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగిలిపెట్ పంచాయతీ కార్యదర్శిగా శ్రీకాంత్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (01) :** జగిత్యాల జిల్లా మల్లపుర్ మండలం లోని మెగిలిపెట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా గుడురు శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వికరించారు. ఈమేరకు శ్రీకాంత్ ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉధ్యోగుల సాధరణ బదిలలో మెగిలిపెట్ కు శ్రీకాంత్ బదిలీ అయ్యారు. అయనను సిబ్బంది సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## భూమి పరిరక్షణకై ఎరువుల వాడకం తగించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జూన్ 1 :** ఖేత్ బచావో అభియాన్ అనేది నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి మరియు సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమమాన్ని మండల వ్యవసాయధికారి దీపికా అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రాజేశ్వర్రావుపేట,చెర్లకొండాపూర్ గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం జరిపారు. భూమి ఆరోగ్య పరిరక్షణకై రైతులు రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించాలని భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటం కాకుండా సహజమైన వ్యవసాయా పద్ధతులపై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనోజ్ఞ,నరేష్ ఏఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓగా రామకృష్ణ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 1 :** సాధారణ బదీలిల్లో భాగంగా సోమవారం మెట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీఓ గా వోదెల రామకృష్ణ బాధ్యతలు స్వికరించారు. ఇదివరకు బాధ్యతలు చేపట్టిన మోత్కుకురి సురేష్ బదిలీపై సిద్దిపేట జిల్లా వర్గల్ మండలానికి వెళ్లగా కోరుట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ యఫ్ఏసి గా భాధ్యతలు చేపట్టారు.

# జి పి పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 01 :** గ్రామ పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్యకార్మికులకుపర్మినెంట్ హోదా కల్పించి,కార్మిక చట్టాలను వర్తింపచేయాలని సిఐటియు మండల అధ్యక్షుడు గాజుల రాజయ్య పేర్కొన్నారు.రాష్ట్ర సంఘ అధ్యక్షుడు పైళ్ల గణపతి రెడ్డి పిలుపు మేరకు వెల్గటూర్ మండల పారిశుధ్య కార్మికులు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతు పంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి



మొదటి పిఆర్సీలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్,హోంగార్డు, మున్సిపల్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, డైలీవేజ్,వర్క్ చార్జ్ ఉద్యోగులందరిని గుర్తించిన విధంగా పంచాయతీ కార్మికుల ను 2వ పిఆర్సి లో గుర్తించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని కేటగిరీల వారికి పిఆర్సీ ని వర్తింప జేయాలని కోరారు. 2018 సంవత్సరంలో గత రాష్ట్ర ప్రభుత్వం పంచాయ తీ సిబ్బందికి నష్టదాయ కంగా తీసుకొచ్చిన జి ఓ నం.51 సవరించి తమఇతర డిమాండ్లను పరిష్కరించాలని,ప్రస్తుతం పని సమయంలో ప్రమాదాలు జరిగినా వైద్య ఖర్చులను కార్మికులే భరించాల్సి వస్తుందని,మెడికల్ సెలవులు లేక పోవడం వల్ల జీతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎం పోచయ్య,ఏ సత్యం, ఈ లక్ష్మణ్,బి అంజి,ఎం లింగయ్య, జి రాజయ్య, ఎం మల్లేష్,ఎం పోశం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యతో విద్యార్థుల ప్రభంజనం

## -బాసర ట్రిబుల్ ఐటిలో ఇద్దరు విద్యార్థులకు చోటు

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 1 :** లక్షల ఖర్చుతో కూడిన ప్రైవేట్ పాఠశాలకు బదులు అన్నిరకాల వసతులతో పాటు ఉన్నతమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలే ఎంతో మేలని సర్పంచ్ చిట్యాల రాజారాం అన్నారు.సోమవారం మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యపై గ్రామాల్లో ర్యాలీగా వెళ్లి అవగాహన కల్పించారు.ఇటీవలే పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులకు పైగా ఉత్తీర్ణతను 15మందికి పైగా సాధించగా 554 పాలేపు ధనిక,553 అంబటి శ్రీ







పూజిత అత్యధిక మార్కులు సాధించడంతో బాసర ట్రిబుల్ ఐటిలో ఈ ఇద్దరు విద్యార్థులు చోటు దక్కించుకున్నారు.ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి పది ఫలితాల్లో ప్రభంజనం చూపించిన్న విద్యార్థుల మార్కులు, ఫోటోలతో కరపత్రాలు ముద్రించి ఇంటింటికి తిరుగుతూ తమా ఊరి బడి గురించి గొప్పగా వివరిస్తూ ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అంటూ ఒత్తిడి లేని విద్య అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయ చే విద్యాబోధన మధ్యాహ్న భోజనం మినరల్ వాటర్ సౌకర్యంతో పాటు మౌలిక వసతుల గురించి ప్రతిఒక్కరికి వివరించారు.అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిబుల్ ఐటి లో సీట్లు పొందిన విద్యార్థులను గ్రామస్తులు పలుగురు అభినందించారు.ఇందులో ఉపసర్పంచ్ కసాడి తిరుపతి, ప్రధానోపాధ్యాయులు మోహన్,ప్రమీల కార్యదర్శి మహేష్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు

# తక్షణ పరిష్కారానికి చర్యలు



## -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 1 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నా మని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రజల కు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామ న్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతు లు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందు పరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## అమరవీరుల స్థూపాన్ని

# పరిశీలించిన చైర్ పర్సన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 1 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపాన్ని సోమవారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించనున్న నేపథ్యంలో, అమరవీరుల స్థూపం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పూల అలంకరణ, విద్యుత్ వెలుగులు ఇతర ఏర్పాట్లు, మరియు పట్టణ ముఖ్య కూడలిలో కూడా విద్యుత్ వెలుగులు సమకూర్చాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించే విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్శనలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు ప్రశాంత్ రావు, జుంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపట్నంలో వరి కొనుగోళ్ళు పూర్తి



**చురకలు విలేకరి, ధర్మపురి జూన్ 1 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోళ్లు విజయవంతం అయ్యింది. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారుల సహకారంతో పగడ్బంధీగా, పారదర్శకంగా పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం పక్షాన అధికారులను,కొనుగోలు కేంద్రం భాద్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాయపట్నం గ్రామ సర్పంచ్ మొగిలి మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కొనుగోళ్లను సజావుగా నిర్వహించడంలో సంపూర్ణ సహకారం అందించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పాలకమండలి పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోళ్లు విజయవంతం చేసిన అధికారులకు,సూచనలు అందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్,ఏఎంసి చైర్ పర్సన్ చిలుముల లావణ్యలకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ఉప సర్పంచ్ చిలుక రామన్న పాల్గొన్నారు.

## భూమి పరిరక్షణకై ఎరువుల వాడకం తగ్గించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జూన్ 1 :** ఖేత్ బచావో అభియాన్ అనేది నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి మరియు సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమమాన్ని మండల వ్యవసాయధికారి దీపికా అన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రాజేశ్వర్రావుపేట,చెర్లకొండాపూర్ గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం జరిపారు.భూమి ఆరోగ్య పరిరక్షణకై రైతులు రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించాలని భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటం కాకుండా సహజమైన వ్యవసాయా పద్ధతులపై రైతులకు అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మనోజ్ఞ,నరేష్ ఏఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 1 :** మండలంలోని జగ్గసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గత ఆరు సంవత్సరాలగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఈర్నపల్లి ప్రశాంత్ కు సోమవారం గ్రామస్తులు పలువురరు శాలువాతో సత్కరించి తను గ్రామానికి చేసిన సేవలను కొనియాడుతూ అభినందించారు.ఇందులో గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్,ఉపసర్పంచ్ లక్మ చిన్నాయ్య,యువజన నాయకులు డాకూరి వెంకటేష్,ముదాం అనీల్ , నిమ్మల శశాంక్,యాదాద్రి నృత్య కళానికేతన్ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెన రఘుపతి ఆచార్యులు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్01 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారుని కి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్‌డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మాదిగయువకులు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలి**

**-ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 01 :** మాదిగయువకులు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి పుట్టా రవి మాదిగ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని కే కన్వెన్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత కానాపురం లక్ష్మణ్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథి జిల్లా ఇన్చార్జి పుట్టా రవి మాదిగ మాట్లాడుతూగౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ను మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో ఉన్న యువకులు విద్య ఉద్యోగులపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరం అన్నారు ఈ దశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు .అలాగే రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వఆవిర్భావ దినోత్సవం ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని ప్రతి గ్రామములో ఎమ్మార్పీఎస్ జెండాలుఎగురవేయాలని తెలిపారు ఇంకా గ్రామ కమిటీలు జెండా దిమ్మెలు లేని గ్రామాలలో నూతనంగానూతన గద్దెలు నిర్మించి పండగ వాతావరణం లాగా జూలై 7 నాడు ఎంఆర్పిఎస్ధినోత్సవం ఘనంగా జరపాలని తెలియజేయడం జరుగుతుంది.ఈ నలభై రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమంగా ఎమ్మార్పీఎస్ జెండా దగ్గర నిర్మాణం అట్లాగే మాదిగ విద్యార్థిని విద్యార్థులకుగో టు విలేజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి అవునూరి ప్రభాకర్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ షర్మిల శోభారాణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### “వేముల” జన్మదిన వేడుకలకు

# “కవ్వంపల్లి” హాజరు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 01 :** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం జన్మదిన వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, డాక్టర్ సెల్ సలహాదారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేముల వీరేశంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సేవలో వేముల వీరేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.వేముల వీరేశం ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**చురకలు ప్రతినిధి,మంథని,జూన్ 1 :** మంథని ఆర్టిసి బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి సత్తయ్య సహకారంతో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు ఎగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్ట మధన్న బస్టాండులో పిల్ల తల్లులు తమపిల్లకు పాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా ఒక చిన్న రూము ను చాలా సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడు ఇప్పుడు దానిముందు మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్,మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య,నాయకులు కనవేన శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అంబటి నర్సింగ్, పోలు కనకరాజు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పును తగ్గించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో రోడ్డు వెడల్పును 30 పీట్లకు తీర్మానించాలని ఇండ్లు కోల్పోతున్న సుమారు 40కుటుంబాల బాధితులు నేడు వినతిపత్రం పంచాయతీ కార్యదర్శి,గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి – శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్  కొండాపురం వెంకటరెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు, వివరాల ప్రకారం రోడ్డు 60 పీట్ల వెడల్పులో నిరుపేద ప్రజలు పూర్తిగా ఇల్లు కోల్పోయే పరిస్థితి ఉంది, కొంతమందికి ఇల్లు కట్టుకుందామన్న స్థలం లేదు, ఇటీవలే దిమ్మడి పోచమ్మ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అట్టి నిర్మాణం 15 పీట్లలో నిర్మాణం జరిగింది. ఒకవేళ 60 ఫీట్ల కు తీర్మానం చేస్తే నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు తొలగించే పరిస్థితి ఉంది.  కావున బాధితులను పరిగణలోకి తీసుకొని రోడ్డు వెడల్పును 30ఫీట్లకు చేయవలసిందిగా ,బాధితులకు ఇంద్రమ్మఇళ్లతో పాటు,స్థలంలేని వారికి స్థలం కూడా కేటాయించాలని, గ్రామానికి బైపాస్ రోడ్డు స్మశాన్ని వాటికి వరకు ఉంది అట్టి బైపాస్ రోడ్డు ను గంగమ్మ గుడి వరకు నిర్మించాలని బాధితులు నేడు వినతి పత్రాన్ని అందజేశారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు ‘మేజిక్ రాజా’కు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 1 :** పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖనికి చెందిన స్థానిక ప్రముఖ ఇంద్రజాలికుడు,కవి, కళాకారుడు,వ్యాఖ్యాత,వెంట్రిలాక్విస్ట్, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాకు 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది.చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం లో జూన్ 6, 7 తేదీల్లో ఈ మహాసభలు జరుగనున్నాయి.తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పే అక్షర మహోత్సవంగా ఈ సభలు రూపుదిద్దు కుంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభల్లో దేశ, విదేశాల నుండి సాహిత్య, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు,భాషాభిమానులు పాల్గొన నున్నారని, తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహోత్సవంగా ఇది అవతరించనుందని పేర్కొన్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా అత్యంత వైభవంగా జరగనున్న ఈ మహాసభల్లో కవితా పఠనం,ఇంద్రజాలం, మిమిక్రీ, వెంట్రిలాక్విజం ప్రదర్శనల విభాగాల్లో పాల్గొనాలని నిర్వాహకులు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం,జాతీయ ప్రణాళికా అధికారి డా. టి.పార్థసారథి మేజిక్ రాజాను ఆహ్వానించారు.

# గంభీరావుపేట ఎస్సైగా భాధ్యతలు స్వీకరించిన సిహెచ్ శ్రీకాంత్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 01 :** గంభీరావుపేట నూతన ఎస్ఐగా సిహెచ్ శ్రీకాంత్ సోమవారం రోజు భాధ్యతలు స్వీకరించారు. ఈయన సిరిసిల్లలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా గంభీరావుపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ చురకలు  ప్రతినిధితో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా గంజాయి విక్రయాల అరికడతామని దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈవ్ టీజింగ్  పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు.

# చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**-దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే పాదయాత్ర చేస్తాం**

**-దళితులను ఓటర్లుగా మాత్రమే చూస్తున్న రాజకీయ పార్టీలు**




**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 1 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చినటువంటి చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని దళిత బంధు డివిజన్ రాష్ట్ర అధ్యక్షులు కోయిల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ గద్దల శంకర్, మంథని డివిజన్ అధ్యక్షుడు ఉట్ల శ్రీను ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపైన కపట ప్రేమ చూపిస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత మంత్రులు దళితులపైన కనీసం పట్టింపు లేకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభం చేస్తామని హెచ్చరించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు దళిత బంధు నిధుల విడుదలలో జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాలని కోరారు. లేనిపక్షంలో మంథని నియోజకవర్గం కమాన్పూర్ నుండి పాదయాత్ర ప్రారంభం చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత మంత్రుల నియోజకవర్గంలో మొదలుకొని పాదయాత్ర అన్ని నియోజకవర్గాల్లో చేస్తామని విధివిధానాలు ప్రకటించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్లస్వామి భూపాలపల్లి జిల్లా దళిత బంద్ ఉపాధ్యక్షులు పులి రామన్న, రాష్ట్ర కార్యదర్శి మంతెన సమ్మయ్య, కళాకారుల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు దుబాసి శీను, డివిజన్ నాయకులు మేకల వెంకటస్వామి, మడిపల్లి శంకర్, జూల రమేష్, నల్లాల మల్లేష్, వడ్డేపల్లి రమేష్, రత్న రమేష్ ,రత్న, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో పారిశుధ్య కార్మికుడు మృతి

**-తాడిచెర్లలో విషాదం**

**-కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి,మల్హర్, జూన్ 1 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచెర్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇందారపు చిన్న రాజయ్య వడదెబ్బ తగిలి మృతి చెందాడు. గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న చిన్న రాజయ్య శనివారం కూడా ఎప్పటిలాగే విధులు నిర్వహిస్తున్న సమయంలో తీవ్ర ఎండల కారణంగా అస్వస్థతకు గురయ్యాడు. అనంతరం వడదెబ్బ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న చిన్న రాజయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్రవిషాదంలో మునిగి పోయారు.కుటుంబాన్ని పోషిస్తున్న ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా కూడా ఇబ్బందుల్లో పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పోషణ బాధ్యత మొత్తం చిన్న రాజయ్యపైనే ఉండేదని స్థానికులు తెలిపారు. ఆయన ఆకస్మిక మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు విజ్ఞప్తి చేశారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్కు టీయూడబ్ల్యూజే-ఐజేయు వినతి**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జూన్ 1 :** జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే -ఐజేయు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కలెక్టర్తో మాట్లాడుతూ పెద్ద, మధ్య, చిన్న తరగతి పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మండల రిపోర్టర్లందరికీ సీఏ సర్టిఫికెట్ తో ఎటువంటి సంబంధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్ వంటి ప్రతిష్టాత్మక రంగాలు ఉండటంతో పాటు మూడు మండలాలు విస్తరించి ఉన్నాయని ఈ నేపథ్యంలో అక్కడ ప్రధాన పత్రికలకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న 9 మంది ప్రతినిధులకూ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడం ఎంతో అవసరమని కలెక్టర్ కు వివరించారు. మొదటి విడతలో కమిటీ ఆమోదించినప్పటికీ కొందరు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను పక్కన పెట్టారని, వారి వివరాలపై మరొకసారి క్షుణ్ణంగా పరిశీలన జరిపి కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రింట్ అయ్యి వివిధ కారణాలతో హోల్డ్లో పెట్టిన అక్రిడేషన్ కార్డులను సైతం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రింట్ మీడియాలో నియోజకవర్గ స్థాయి కార్డులను తొలగించడం వల్ల రిపోర్టర్లంతా ప్రస్తుతం మండల స్థాయి కార్డులు పొందాల్సి వస్తోందని, వారందరికీ ప్రయాణ ఇబ్బందులు కలగకుండా స్టేట్ బస్ పాస్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణకు, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కలెక్టర్ ను కోరారు. సంఘం నాయకుల విజ్ఞప్తిపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించారు. వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.కె. శ్రీనివాస్, సామల హరికృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆకుల రమేష్, జిల్లా నాయకులు తగరం రాజు, ముత్యాల నర్సయ్య, కొమురవెల్లి భాస్కర్, గాదె బాలయ్య, మృత్యుంజయ, కొండ లింగమూర్తి, తిరుమల సురేష్, ముఖేష్, జైపాల్, మోదుంపల్లి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 1 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లోని కన్నాల శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఒక వానరం విద్యుత్ షాక్ కు గురై మృత్యువాత పడింది. మృతి చెందిన వానరానికి స్థానికంగా ఉన్న కొబ్బరికాయల చిరు వ్యాపారి గణపతి అంత్యక్రియలు చేశారు. దేవస్థానం సమీపంలోని అటవీ ప్రాంతంలో భూమిని తవ్వి అందులో వానరం మృతదేహాన్ని ఖననం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాను.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జూన్ 1 :** పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ పాల్గొన్నారు.హైదరాబాద్లో నాంపల్లి లోని తెలుగు యూనివర్సిటీ 1996 థియేటర్ ఆర్ట్స్ పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ పాల్గొన్నారు దాదాపు 30సంవత్సరాల గడిచిన తర్వాత అందరూ కలుసుకొని వారి అనుభవాల ను పంచుకొని భావోద్వాగాలకు గురయ్యారు.ఎంతో ఆనందంగా వారి అనుభూతు లను పంచుకోవడం జరిగింది వీరిలో ఎక్కువమంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాలకు చెందిన వారు వివిధ రంగాల్లో మరియు చిత్ర పరిశ్రమలో హీరో గా కమెడియన్గా ప్రస్తుతం సునీల్ మరియు సంగీత దర్శకుడుగా ఆర్పి పట్నాయక్ డ్యాన్స్ మాస్టర్ సతీష్రాజ్ ప్రొడ్యూసర్లుగా సూరిబాబు అచ్చిబాబు సినీటీవీ నటులు సందేశ్,శశాంక్ సుజాత స్టిల్ ఫోటోగ్రాఫర్గా ధర్మ స్థిరపడినట్లు తెలిసింది.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 01 :** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డి.ఆర్.ఓ రాథోడ్ రమేష్, ఎస్.డి.సి జల కుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 1 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోగాకు నిషేధ దినోత్సవం - 2026 సందర్భంగా జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ ఉత్సవాలు కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత**





**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూన్ 01 :** వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత బండ శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు : కేటీఆర్



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్, జూన్ 1 :** హుజూరాబాద్ పట్టణానికి చెందిన భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ జన్మదినం జూన్ 2న జరుపుకుంటున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన పుష్పగుచ్ఛంతో పాటు ప్రత్యేక శుభాకాంక్షల లేఖను పంపించారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 01 :** నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.గ్రీవెన్స్‌డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందు పరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యా యో అని ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్థ వంతంగా సేవలందించడం జరుగు తుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్య లను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమై నంత త్వరగా పరిష్కరించేలా చూస్తా మని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్‌డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి,ఫాలోఅప్‌చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు.సమస్యల పరిష్కారం లో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసు కోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న సినీ నటుడు సంజోష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 1 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం సినీ నటుడు సంజోష్ దర్శించు కున్నారు.ఈ సందర్బంగా సినీ నటుడు సంతోష్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము,ముఖ్య అర్చక పవన్ వేదోక్త ఆశీర్వచనాలు చేసి, శేషవస్త్రంతో సత్కరించి,ప్రసాదం అందించారు.కార్యక్రమంలో సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్,ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్,ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లోన్ యాప్ వేధింపులు భరించలేక యువకుని ఆత్మహత్య



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** పెగడపల్లి మండల కేంద్రంకు చెందిన అక్కినపల్లి లిఖిత్ (21) అనే యువకుడు లోన్ యాప్ లో అప్పులు తీసుకోగా, వారి నుండి వేధింపులు అధికం అవ్వడంతో కొద్ది రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. చికిత్స నిమిత్తం యువకున్ని హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## ఇందిరానగర్‌లో ఖేత్ బచావో అభియాన్




**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 1 :** ఖేత్ బచావో అభియాన్ అనేది నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి మరియు సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్స హించడానికి చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమమాన్ని మండల వ్యవసాయధికారి ఎన్. తిరుపతి అన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం జరిపారు.భూమి ఆరోగ్య పరిరక్షణకై రైతులు రసాయన ఎరువుల పై ఆధారపడటాన్ని తగ్గించాలని, భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటం కాకుండా సహజమైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత రాజ్ కుమార్,వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఏఈవోలు వినోద్, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## సౌడలమ్మ పట్నాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,జగిత్యాల,జూన్ 1 :** జగిత్యాల రూరల్ మండలంలోని ధరూర్ గ్రామంలో సోమవారం సౌడలమ్మ పట్నాల వేడుకకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ హజరయ్యారు.అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్,మాజీ ఏఎంసి చైర్మెన్‌లు కొలుగురి దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,ఉప సర్పంచ్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ప్రభాకర్,మాజీ ఉపసర్పంచ్ మహేష్,ఏఎంసి డైరెక్టర్ నరేష్,కుడుకల లక్ష్మణ్,వెంకటి,యాదవ సంఘం అధ్యక్షుడు కుడుకల రాజం,వార్డు సభ్యులు సల్ల గంగారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చల్‌గల్ వ్యవసాయ క్షేత్ర అభివృద్ధికి 2కోట్ల నిధులు

**-నియోజకవర్గంలో 100 కోట్ల మొక్కజొన్న కొనుగోలు**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, జూన్1 :** ఆధునిక వ్యవసాయ పద్ధతులను గ్రామీణ స్థాయిలో చేరవేసి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే చల్గల్ వ్యవసాయ క్షేత్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. సోమవారం రాయికల్, భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై రైతులకు జిలుగు,జనుము పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చల్‌గల్ వ్యవసాయ క్షేత్రం రైతులకు ఒక ప్రయోగాత్మక శిక్షణ కేంద్రంగా ఉండేదని గతంలో హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులు చల్గల్ వాలంతరి లో శిక్షణ పొందారని గుర్తుచేశారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రసాయనాలు,ఎరువులు తగ్గించాలని ప్రధాన మంత్రి సైతం ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అత్యధిక వడ్ల సాగులో రెండవ స్థానంలో జగిత్యాల జిల్లా ఉందని జగిత్యాల నియోజకవర్గంలో 100కోట్ల మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు .కేంద్రం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని వడ్లు, మక్కలు కేంద్రం కొనుగోలు చేయాల న్నారు.రైస్ మిల్లులో ధాన్యం నిల్వలతో మిల్లుల నుండి ధాన్యం తరలించక రైతులకు ఇబ్బందిగా మారిందని అన్నారు.పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో బిజెపి పొత్తుతో ప్రభుత్వం కూడా మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 4వేల కోట్ల మక్కలు కొనుగోలు చేసిందని తెలిపారు. పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చడంతో భూ సారం దెబ్బతింటుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి, ఏనుగు ముత్యం రెడ్డ, వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, సింగిల్ విండో సీఈవో ఎలిగేటి రవి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సర్పంచులు బోదాసు చంద్రశేఖర్,రవి,శ్రీరామ్,కో ఆప్షన్ ఇర్ఫాన్,నాయకులు పడిగేల రవీందర్ రెడ్డి,అచ్యుత రావు,పటేల్ శివ,తంగేళ్ల రమేష్,గుర్రం మహేందర్ గౌడ్, బాపురపు నర్సయ్య, నిమ్మల శేఖర్ రెడ్డి,సదర్,నయీం,ఆరే శ్రీనివాస్, శివ,తిరుపతి గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతుకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలి



**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**చురకలు విలేకరి, రాయికల్, జూన్1 :** అగ్నిప్రమాదానికి పామాయిల్ తోట,డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా దగ్ధం కాగా పామాయిల్ రైతు కు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన దువ్వాక విజయ్ కు చెందిన ప్రమాదవసత్తు పామాయిల్ చెట్లు, డ్రిప్ ఇరిగేషన్ పైప్లైన్ పూర్తిగా దగ్ధం కాగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ, అగ్రికల్చర్ శాఖ నష్టపరిహార నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, నాయకులు తాటిపర్తి కృష్ణ రెడ్డి, గోపి రాజారెడ్డి, చింతలపల్లి గంగారెడ్డి,బర్కం మల్లేష్,నాగరాజు,రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్ట్...

**-చనిపోయాడనుకున్న ధూమ్ ఖాలీద్ బ్రతికే ఉన్నాడు**
**-కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి స్పెషల్ టాస్క్**



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ జూన్ 01 :** దశాబ్ద కాలంగా పోలీసుల కు చిక్కకుండా తప్పించుకుంటు న్నాడు...ఎవరిని అడిగినా చని పోయాడని చెప్తున్నారు. చనిపోయాడను కున్న ఆ కరుడుగట్టిన నేరస్తుడిని వలవేసి పట్టుకున్నారు కరీంనగర్ రూరల్ పోలీసులు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అయిన మహ్మద్ అబ్దుల్ వాజిద్ అలియాస్ ఖాలీద్ అలియాస్ ధూమ్ ఖాలీద్ గత పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇంజనీరింగ్ విద్యార్థినిపై మానభంగానికి పాల్పడిన తరువాత ధూమ్ ఖాలీద్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. తీవ్రంగా చితకబాదిన ఖాలీద్ కాళ్లపై బండరాళ్లతో మోదారు. అతన్ని ఆసుపత్రికి తరలించగా రెండు కాళ్లను తీసేశారు వైద్యులు. ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయగా బెయిల్ పై బయటకు వచ్చిన తరువాత ధూమ్ ఖాలీద్ పరార్ అయ్యాడు. అప్పటి నుండి కరీంనగర్ వైపు కన్నెత్తి చూడకుండా మహారాష్ట్రలోని పలు చోట్ల షెల్టర్ తీసుకుంటున్నాడు.

**కాళ్లు పోయినా...**

కరీంనగర్ పోలీసుల మోస్ట్ వాటెండ్ లిస్టులో ఉన్న ధూమ్ ఖాలీద్ కాళ్లు లేకపోయిన మహారాష్ట్రలో తన నేర ప్రవృత్తిని కొనసాగిస్తునే ఉన్నాడు. మహారాష్ట్రలోని నాగపూర్,నాందేడ్, చంద్రపూర్ బల్లార్ష తదితర ప్రాంతాల్లో గ్యాంగులను ఏర్పాటు చేసుకుని నేరాలకు పాల్పుడుతున్నట్టుగా పోలీసుల విచారణలో తేలింది. బిక్షగాడి వేషంలో దర్గాల వద్ద షెల్టర్ తీసుకుంటూ వాహనాల్లో తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నట్టుగా పోలీసుల విచారణలో తేలింది.

**కరీంనగర్‌లో...**

హైదరాబాద్ లో పలు క్రిమినల్ కేసులకు పాల్పడిన ధూమ్ ఖాలీద్ కరీంనగర్ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ అని చెప్పాలి. పలు కేసుల్లో శిక్ష కూడా పడిన ఖాలీద్ పై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో 5, వన్ టౌన్ లో 2, టూ టౌన్ లో 1 కేసు నమోదు కాగా మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్, బల్లార్ష, చంద్రపూర్ లలో కేసులు నమోదయ్యాయి. చైన్ స్నాచింగ్, గ్యాంగ్ రేప్, దారి దోపిడీలకు పాల్పడే ముఠాలను ఏర్పాటు చేసుకున్న ధూమ్ ఖాలీద్ నేర ప్రవృత్తిలోకి యువతను లాగేవాడు. అయితే కరీంనగర్ లో పలు ప్రాంతాల్లో ధూమ్ ఖాలీద్ పాల్పడిన నేరాలపై చాలా వరకూ కేసులు నమోదు కాలేదని తెలుస్తోంది. దాదాపు వంద ఘటనలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీసులకు ఇవ్వలేదు.

**పోలీసుల ఆరా...**

అయితే కరీంనగర్ లోని మూడు పోలీస్ స్టేషన్ లలో క్రిమినల్ కేసులు నమోదయిన ధూమ్ ఖాలీద్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చాలని పోలీసులు గత కొంతకాలంగా శ్రమిస్తున్నారు. అతని గురించి వాకబు చేయగా చనిపోయాడన్న సమాధానమే రావడంతో పోలీసులు అతని ఆచూకి దొరకడం కష్టమేనని అనుకున్నారు. హైదరాబాద్ సమీపంలోని మేడిపల్లి ప్రాంతంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ధూమ్ ఖాలీద్ భార్యను చంపాలని గత ఆరు నెలలుగా ప్రయత్ని స్తున్నాడని పోలీసుల విచారణలో తేలింది. ఆమెను హతమార్చేందుకు స్కెచ్ వేయడంలో భాగంగానే ఖాలీద్ కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగు తున్నట్టుగా పోలీసులు సమాచారం అందుకున్నారు. సోమవారం ధూమ్ ఖాలీద్ కరీంనగర్ వచ్చాడన్న సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ధూమ్ ఖాలీద్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని రేప్ చేసిన కేసులో అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చారు. మిగతా కేసుల్లో కూడా ధూమ్ ఖాలీద్ ను పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్దం చేస్తారు. ఇదే సమయంలో ఆయనపై శిక్షలు పడినందున ఆయన జైలుకే పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. పదేళ్లుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్న ధూమ్ ఖాలీద్ ను పట్టుకోవడంలో సఫలం అయిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ పట్టుకునేందుకు కరీంనగర్ రూరల్ పోలీసులను ఆధర్శంగా తీసుకోవాలన్నారు. సీఐ నిరంజన్ రెడ్డి బృందాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు స్పెషల్ టాస్క్ పెట్టడం అభినందనీ యమన్నారు. ఘరానా క్రిమినల్ అయిన ధూమ్ ఖాలీద్ ను పట్టుకోవడంపై కరీంనగర్ ప్రజల్లో కూడా హర్షం వ్యక్తం అవుతోంది. ఇలాంటి కరుడుగట్టిన నేరస్తుడు జైల్లోనే ఉండేలా చూడాలని, బయటకు వస్తే మరిన్ని దారుణలకు ఒడిగట్టే ప్రమాదం ఉందని నగర వాసులు అంటున్నారు. ధూమ్ ఖాలీద్ చేసిన నేరాలను గమనించి అతనికి కఠిన శిక్షలు పడే విధంగా పోలీసులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## కమిషనర్ గారు..

# మొక్కలను చెట్లను కాపాడండి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 1 :** హుజురాబాద్ లో హరితహారం గాడి తప్పింది. ఆయా వార్డుల్లో మొక్కలను నామమాత్రంగానే పెంచుతున్నారు. అయితే ఉన్న మొక్కలకు కూడా నీళ్లు సక్రమంగా పట్టడం లేదు. దీంతో చెట్లు మొక్కలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. నిజానికి మునిసిపాలిటీలో మొక్కల పెంపకానికి ప్రత్యేక బడ్జెట్ ఉంటుంది. ఆ బడ్జెట్ను వినియోగిస్తున్నారా లేదా అన్నది మాత్రం తెలియడం లేదు. పట్టణంలో వేసవిలో ప్రతి ఏడాది ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. అయితే మొక్కల పెంపకం, వాటిని కాపాడడంలో శ్రద్ధ మాత్రం పూర్తిగా కొరవడింది. ఒకటి రెండు వార్డుల్లో మొక్కలను కాపాడేందుకు వార్డు సభ్యులు కృషి చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో ఈ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. అధికారులు సిబ్బంది కౌన్సిల్ కూడా దీన్ని నిర్లక్ష్యం చేస్తోంది. గ్రీన్ గా ఉండాల్సిన హుజురాబాద్ తద్వారా బోసిపోయి కనిపిస్తోంది. ప్రతి వాడలో ఇంటింటికి మొక్కలను పెట్టాల్సిన అవసరం ఉంది. వేసవి చివరి దశలో ఉన్నందున రాబోయే వర్షాకాలంలో హరితహారం ఒక ఉద్యమంలో కొత్త కమిషనర్ బి కిషన్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంది. లక్షలాది రూపాయలు వెచ్చించి అంబేద్కర్ కూడలిలో లాన్ తో పాటు మొక్కలు పెట్టినప్పటికీ వాటికి తగినంతగా నీళ్లు పట్టడం లేదు. దీంతో మొక్కలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. డివైడర్లపై కూడా మొక్కలు పెట్టినప్పటికీ వాటికి తగినంత నీరు పెట్టడంతో పాటు పూల మొక్కలను విరివిగా పెంచాల్సి ఉంది. మునిసిపల్ పార్కులో కూడా నిర్వహణ సరిగా లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మునిసిపల్ అధికారులు సిబ్బంది కౌన్సిల్ హరితహారం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సి ఉంది.